క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

కుత్బుల్లాపూర్: నేషనల్ హైవే ఆథారిటీ ఆఫ్ ఇండియా షిఫ్టింగ్ వర్క్ నేపథ్యంలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మేడ్చల్ ఏడీఈ ఓ ప్రకటనలో తెలియజేశారు. 11 కేవీ నూజివీడు, 11 కేవీ అపర్ణ ఫీడర్ల పరిధిలో ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని ఏడీఈ కోరారు.

ప్రణీత్ ఫీడర్ పరిధిలో...

నిజాంపేట్: విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల నేపథ్యంలో మంగళవారం విద్యుత్ సరఫరాలో ఆటంకం కలుగనుందని బాచుపల్లి ఏఈ శాంత కుమార్ ఓ ప్రకటనలో తెలియజేశారు. ప్రణీత్ ఫీడర్ పరిధిలో విద్యుత్ పనుల నేపథ్యంలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు తెలిపారు.

మాస్కులు ధరించండి.. జాగ్రత్తలు తీసుకోండి

కుత్బుల్లాపూర్: జంట సర్కిళ్ల పరిధిలో కోవిడ్-19 నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం సూరారంకాలనీలోని యూపీహెచ్‌సీలో 22 మందికి కోవిడ్ పరీక్షలు చేశారు. అందులో అందరికీ నెగిటివ్ రిపోర్టులు వచ్చాయి. దేశవ్యాప్తంగా కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మాస్కులు ధరించి జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు.

యాగంటి అగ్రిటెక్ యాజమాన్యంపై కేసు

కుత్బుల్లాపూర్: నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న పరిశ్రమ యాజమాన్యంపై పేట్‌బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. బండ్లమైలారంలోని యాగంటి అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ యాజమాన్యం తమకు పెటెంట్ హక్కున్న విత్తనాల ఫార్ములాను కాపీ కొటి నకిలీ విత్తనాలు విక్రయిస్తోందని... సదరు పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని కొంపల్లికి చెందిన నూజివీడు సీడ్స్ కంపెనీ సేల్స్ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. దీంతో సోమవారం అగ్రికల్చర్ అధికారి నేతృత్వంలో పోలీసులు దాడులు నిర్వహించి నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు యాగంటి అగ్రిటెక్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

గాజులరామారం సర్కిల్ పట్టణ సమాఖ్య గ్రూప్ నూతన కమిటీ



కుత్బుల్లాపూర్: పట్టణ సమాఖ్య గాజులరామారం సర్కిల్ నూతన కమిటీని సోమవారం ప్రాజెక్టు అధికారి హరిప్రియ సమక్షంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ల సహకారంతో సభ్యులను ప్రకటించారు. ప్రెసిడెంట్‌గా హైమావతి, వైస్ ప్రెసిడెంట్‌గా గీత, ప్రధాన కార్యదర్శిగా దేవ కరుణ, జాయింట్ సెక్రటరీగా శాంతి, కోశాధికారిగా షబానాను ఎన్నుకున్నారు.

వైజ్ఞానిక ప్రదర్శన



నమూనాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్

జగద్గిరిగుట్ట: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కె.జగన్ అన్నారు. రాజీవ్‌గృహకల్పలోని సంస్కృతి కాన్సెప్ట్ స్కూల్‌లో సోమవారం సైన్స్‌ఫేర్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన విద్యార్థులు తయారు చేసిన నమూనాలను తిలకించారు.

గ్రాడ్యుయేషన్ డే..

మగ్దూంనగర్‌లోని సాయి విద్యానికేతన్ స్కూల్‌లో సోమవారం స్పోర్ట్స్, గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పట్టాలను అందజేశారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

భాగ్యనగర్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని రాంకీ పెరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.1.5 కోట్లతో చేపట్టబోయే సీసీరోడ్డు నిర్మాణ పనులను సోమవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాంకీపెరల్ కాలనీలో సొంత నిధులతో సీసీరోడ్డు నిర్మాణం చేసుకోవటంలో ఆదర్శంగా నిలిచారన్నారు. ఇది అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు. రాంకీ పెరల్ కాలనీవాసులకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో రాంకీ పెరల్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

టెక్నాలజీతో అంచనా వేయొచ్చు

పంటల ఆరోగ్యాన్ని తెలుసుకునేందుకు డా.లామ్ పద్మశ్రీ, డా.నర్రా ధనలక్ష్మి పరిశోధన



పంట పొలాల్లో పరిశోధనలు చేస్తున్న డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ పద్మశ్రీ



పంటల స్థితిగతులను డ్రోన్ కెమెరాల్లో బంధిస్తూ..

నిజాంపేట్: వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి కళాశాలలో ఈసీఈ విభాగానికి చెందిన డాక్టర్ లామ్ పద్మశ్రీ, డాక్టర్ నర్రా ధనలక్ష్మి వ్యవసాయానికి దోహదం చేసే పరిశోధన పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. తమ పరిశోధనలో కృత్రిమ మేధ, వస్తు అంతర్జాలం (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్), డ్రోన్ల వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి పొలాల్లో పంటల ఆరోగ్యాన్ని అంచనా వేయవచ్చని తెలిపారు. ఒక డ్రోన్ ద్వారా వందల హెక్టార్ల పంటని ఒకేసారి చిత్రంలో బంధించి ఆపై కృత్రిమ మేధలో చిత్రాలను విశ్లేషించి తదనుగుణంగా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను నేరుగా రైతుల ఫోన్లకు సందేశాలను పంపే విధంగా తమ పరిశోధనలు ఉపయోగపడనున్నాయని డాక్టర్ పద్మశ్రీ వివరించారు. పంటలకు సోకే తెగుళ్ల, కలుపు మొక్కలను గుర్తించే ఈ సాంకేతికతతో రైతులు తరచు పొలాలకు వెళ్లాల్సిన అవసరాన్ని తమ ఆవిష్కరణ తగ్గిస్తుందని డాక్టర్ ధనలక్ష్మి పేరొన్నారు. తమ పరిశోధనలకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక సమితి, విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.



రైతు ఫోన్‌కు డ్రోన్ నుంచి అందిన సమాచారం

కబ్జాదారులకు అధికారులు సహకరించడం శోచనీయం

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



కలెక్టరేట్‌లో కబ్జా, అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు చేస్తున్న కూన శ్రీశైలంగౌడ్, బీజేపీ నేత

రంగారెడ్డినగర్: అధికార పార్టీ నేతలు కబ్జాలకు పాల్పడుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత కూన శ్రీశైలంగౌడ్ విమర్శించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో నిజాంపేట్ కార్పొరేషన్ 18వ డివిజన్ పరిధిలోని సర్వే నం .485, 486 రేణుకాఎల్లమ్మ కాలనీ లేఔట్‌లో పార్క్, షాపింగ్ కాంప్లెక్స్ స్థలంలో ఆక్రమణలపై జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య, డీఆర్‌ఓ లింగా నాయక్‌లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ... ప్రజల ఆస్తులను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అధికార పార్టీ నేతలకు అధికారులు సహకరించడం శోచనీయమని అన్నారు. తక్షణమే రేణుకాఎల్లమ్మ కాలనీ పార్క్, షాపింగ్ కాంప్లెక్స్ స్థలంలో అక్రమ నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలని కోరారు. లేకుంటే ప్రజలతో కలిసి బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఆకుల సతీష్, ప్రధాన కార్యదర్శి భిక్షపతి యాదవ్, సీనియర్ నాయకులు శేషారెడ్డి, కాలనీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నరోత్తం రెడ్డి, నారాయణ రావ్, నరేంద్ర కుమార్, వరప్రసాద్ తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

‘ప్రతి ఇంటికి ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయి’



వృద్ధురాలికి కళ్లద్దాలను అందజేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్: రాష్ట్రంలోని ప్రతి ఇంటికి బీఆర్ఎస్ ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయని శాసనమండలి విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ ఇందిరమ్మకాలనీలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి, దుండిగల్ చైర్‌పర్సన్ సుంకరి కృష్ణవేణి, వైస్‌చైర్మన్ పద్మారావు, డా. ఆనంద్, కమిషనర్ సత్యనారాయణ, డా. నిర్మల, కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, బెంబడి వనిత, సునీత యాదవ్, మాదాసు వెంకటేష్, అర్కల అనంతస్వామి, బౌరంపేట్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలు అర్హులకు అందేలా చర్యలు



రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బ్యాంక్ అధికారులు

కుత్బుల్లాపూర్: మైనార్టీ కార్పొరేషన్ రుణాలను అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని కొంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి అన్నారు. సోమవారం కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో మైనార్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కమిషనర్ శ్రీహరి ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. రూ.2 లక్షల యూనిట్‌కు ఒకటి, రూ.లక్ష యూనిట్లు రెండింటికి గాను 47 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. 36 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సీహెచ్ శ్రీనివాస్‌గౌడ్, బ్యాంక్ అధికారులు, మెప్మా సెక్షన్ టీఎంసీ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం

- ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ
- అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందేలా చర్యలు



కూకట్‌పల్లి: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) సంఘం పాత్రికేయుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందని... అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ పేర్కొన్నారు. కూకట్‌పల్లిలోని చిత్తారమ్మ దేవాలయం ప్రాంగణంలో సోమవారం టీయూడబ్ల్యూజే కూకట్‌పల్లి నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అల్లం నారాయణతో పాటు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతిసాగర్ హాజరయ్యారు.

◆ ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ... రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో నియోజకవర్గాల వారీగా జర్నలిస్టులకు స్థానిక ఎమ్మెల్యేలు ఇళ్ల స్థలాలు అందిస్తూ వస్తున్నారని చెప్పారు. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాల్లో పనిచేసే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. మారుతిసాగర్ మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి నుంచి, మండల స్థాయి వరకు పని చేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు ప్రభుత్వ పథకాలు అందేలా యూనియన్ కృషి చేస్తుందని చెప్పారు.

◆ ఈ సందర్భంగా కూకట్‌పల్లి కమిటీ నూతన అధ్యక్షుడు మహేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి భాస్కర్ చారిలకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు విద్యా వెంకట్, ఆర్కే దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, మల్లేశం, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గంధం రాములు, దరువు అంజన్న, పీవీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

‘ఆ స్థలాన్ని జీఓ.58, 59 కింద రిజిస్ట్రేషన్ చేయొద్దు’

సుభాష్‌నగర్: బహదూర్‌పల్లిలో కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాలను రక్షించాలని స్థానిక నేతలు కుమార్‌యాదవ్, సహదేవ్‌యాదవ్ కోరారు. మేడ్చల్ జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వారు అధికారులకు ఫిర్యాదు చేశారు. స్థానికంగా ఉన్న సర్వే నం.238పి, 239 ప్రభుత్వ స్థలంలో కొందరు అక్రమ వెంచర్ వేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఆ స్థలాన్ని జీఓ.58, 59 కింద రిజిస్ట్రేషన్ చేయకుండా కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.



ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్న కుమార్‌యాదవ్, సహదేవ్‌యాదవ్

మమత ఆస్పత్రి వైద్యుల ఘనత

నిజాంపేట్: క్యాండిలా ట్రాపికాలిస్ అనే ఫంగస్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న బాలికకు బాచుపల్లిలోని మమత ఆస్పత్రి వైద్యులు విజయవంతంగా చికిత్స చేశారు. సనా (13) అనే బాలిక దగ్గు, ఆయాసంతో మమత ఆస్పత్రికి చికిత్స నిమిత్తం వచ్చింది. బాలికకు నిమోనియా వచ్చిందని నిర్ధారించిన వైద్యులు రెండు రోజుల పాటు యాంటీబయాటిక్స్ ఇవ్వడంతో పాటు వెంటిలేటర్‌పై ఉంచినా పరిస్థితి మెరుగు పడలేదు. దీంతో బ్రాంకోస్కోపీ చేయగా క్యాండిలా ట్రోపికాలిస్ ఫంగస్ సోకినట్లు వైద్యులు గుర్తించారు. బాలికకు పల్మానాలజిస్ట్ పర్యవేక్షణలో యాంటీ ఫంగల్, టైకో ప్లానిస్ వంటి యాంటీబయోటిక్‌లు ఇవ్వడంతో వారం రోజుల్లో సాధారణ స్థితికి చేరిందన్నారు. ఊపిరితిత్తులకు చాలా అరుదుగా సోకే ఇన్‌ఫెక్షన్‌ను తమ వైద్యులు విజయవంతంగా నయం చేయగలిగారని ఆస్పత్రి ఎండీ డా. నయన్‌రాజ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో జీడిమెట్ల పోలీసులకు స్వల్పగాయాలు

జీడిమెట్ల: ఓ కేసులో దొంగిలించిన కార్లను స్వాధీనం చేసుకునేందుకు కడప జిల్లాకు వెళ్తున్న జీడిమెట్ల పోలీసులు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే... వికారాబాద్‌కు చెందిన మణిరాజ్ ట్రావెల్స్ నుంచి కార్లను అద్దెకు తీసుకుని ఉడాయించేవాడు. ఈ కేసులో మణిరాజ్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. కాగా మణిరాజ్ తాను దొంగిలించిన కార్లను కడప జిల్లా పులివెందులకు చెందిన శంకర్‌రెడ్డి అనే వ్యక్తికి విక్రయించాడు. ఈ కేసులో కార్లను రికవరీ చేసేందుకు జీడిమెట్ల ఠాణాకు చెందిన ఎస్సై సతీష్‌రెడ్డితో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లు షాజాహన్, హరీష్‌లు పోలీసు కస్టడీలో ఉన్న మణిరాజ్‌ను తీసుకుని సోమవారం తెల్లవారు జామున కారులో పులివెందుల బయలుదేరారు. వారు ప్రయాణిస్తున్న కారు కర్నూలు జిల్లా ఓర్వకల్లు ప్రాంతంలో ఓ కారు అడ్డురావడంతో వీరు ప్రయాణిస్తున్న కారు రోడ్డు పక్కకు దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో పోలీసులకు స్వల్ప గాయాలయినట్లు తెలిసింది.

జీఓ 59 లబ్ధిదారులు సకాలంలో పన్నులు చెల్లించాలి

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలో జీఓ 59 కింద నోటీసులు అందుకున్న వారంతా సకాలంలో పన్నులు చెల్లించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమయ్‌కుమార్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని వీఆర్‌ఓ కార్యాలయంలో సోమవారం రెవెన్యూ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలకు జీఓ 59పై ఆయన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జీఓ 59పై ఉన్న అపోహలు వీడాలని, ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రజలకు జీఓ 59పై ఆటోల ద్వారా విస్తృత ప్రచారం చేసి ప్రజలను చైతన్య పరుస్తున్నామన్నారు. ఇప్పటికే 240 మంది జీఓ 59 కింద డిమాండ్ నోటీసులు కట్టారని, మరికొందరు మొదటి విడతలో చెల్లించాలని తెలిపారు. వెంటనే అర్హులైన వారంతా డీడీలు కట్టాలని సూచించారు.

హనుమాన్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలి

కేకేఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్‌గౌడ్



కుత్బుల్లాపూర్: హిందూ బంధువులంతా హనుమాన్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని కేకేఎం ట్రస్ట్ చైర్మన్, బీజేపీ నేత కూన శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 6వ తేదీన జరిగే హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా శోభాయాత్రలు నిర్వహిస్తామన్నారు. వాడవాడలా ప్రజల ఆశీర్వాదం తీసుకుంటామని తెలిపారు. సోమవారం షాపూర్‌నగర్‌లో పార్టీ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో పై వివరాలను ఆయన వెల్లడించారు. జగద్గిరి గుట్ట నుంచి ప్రారంభమయ్యే ఈ శోభాయాత్రలో హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఒకరోజు ముందే వలంటీర్లను ఎంపిక చేసి డివిజన్లు, మున్సిపాలిటీల వారీగా కమిటీలు ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒకరు వచ్చి ఈ ర్యాలీలో పాల్గొని హిందూ ఐక్యమత్యాన్ని చాటాలని కోరారు.

మహిళా గ్రూప్ రుణాల డాక్యుమెంట్ వెరిఫికేషన్



డాక్యుమెంట్లను పరిశీలిస్తున్న కమ్యూనిటీ ఆర్గనైజర్ పాపన్నగౌడ్

కుత్బుల్లాపూర్: మహిళలకు రుణాలు అందించే విషయంలో డాక్యుమెంట్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని సోమవారం గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించారు. మొత్తం 12 గ్రూపులకు గాను రూ.1.40 కోట్ల రుణాలను ఇండియన్ బ్యాంకు ద్వారా అందించేందుకు వెరిఫికేషన్‌ను చేపట్టామని ప్రాజెక్టు అధికారి హరిప్రియ తెలిపారు. సర్కిల్ కార్యాలయ ఆవరణలో మహిళలు తీసుకొచ్చిన డాక్యుమెంట్లను కమ్యూనిటీ ఆర్గనైజర్ పాపన్నగౌడ్ దగ్గర ఉండి పరిశీలించారు. గతంలో తీసుకున్న రుణాల విషయంపై ఆరా తీస్తూ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ వెరిఫికేషన్ తర్వాత వారు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించినట్లు తేలితే వెంటనే కొత్త రుణాలు అందించే దిశగా అధికారులు అడుగులు వేస్తున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వెరిఫికేషన్ ప్రక్రియను కమ్యూనిటీ ఆర్గనైజర్లు కిషోర్, సాయి పర్యవేక్షించారు.

సమస్యల పరిష్కార దిశగా ముందుకు సాగుతున్నాం



వల్లభాయ్‌పటేల్ నగర్‌లో ప్రగతియాత్రలో భాగంగా పర్యటిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

చింతల్: ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. సోమవారం చింతల్ డివిజన్ పరిధిలోని వల్లభాయ్ పటేల్‌నగర్, సిక్కుల బస్తీల్లో ప్రగతియాత్రను నిర్వహించారు. వల్లభాయ్‌పటేల్ నగర్‌లో పెండింగ్‌లో ఉన్న సీసీరోడ్డు పనులను పూర్తి చేయాలని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఆయన రూ.50 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదే విధంగా కొంతమేర మిగిలి ఉన్న భూగర్భ డ్రైనేజీ పనులు, కరెంటు పోల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిక్కుల బస్తీలో మంజూరైన రూ.50 లక్షలతో సీసీ రోడ్ల పనులు వేగంగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట డీఈఈ శిరీష, ఏఈ సంపత్, డీజీఎం విష్ణు ప్రసాద్ బీఆర్ఎస్ నాయకులు శేఖర్ రావు, బస్వరాజు, ప్రభాకర్ గుప్త, శమీమ్ బేగం, సుదర్శన్ రెడ్డి, ఐలయ్యయాదవ్, కుమార్‌యాదవ్, మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మహిళ అదృశ్యం



శోభ (ఫైల్)

దుండిగల్: ఓ గృహిణి అదృశ్యమైన ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుండిగల్‌కు చెందిన చందర్, శోభ (26) భార్యాభర్తలు. ఈనెల 26న సాయంత్రం 6గంటల సమయంలో శోభ ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడుతోంది. ఈ విషయాన్ని గమనించిన భర్త మొబైల్ ఇవ్వాల్సిందిగా కోరగా ఆమె దానిని బయటకు విసిరేసింది. దీంతో ఈ విషయమై భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. అనంతరం చందర్ గాగిల్లాపూర్‌కు వెళ్లాడు. ఇదే విషయమై మాట్లాడదామని దుండిగల్ తాండా-1లో నివాసముండే తన బావమరిది సంతోష్‌కు ఫోన్ చేసి పిలిచాడు. అయితే ఇంటికి వెళ్లి చూడగా శోభ కనిపించలేదు. పిల్లలను అడిగితే బయట గడియ పెట్టి వెళ్లిందని తెలిపారు. ఆమె కోసం బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా ఫలితం లేకపోయింది. సోమవారం కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నీటిని వృథా చేయకుండా ఒడిసి పట్టాలి



జగద్గిరిగుట్ట: ఎంతో విలువైన నీటిని వృథా చేయకుండా ఒడిసి పట్టాలని... ఇళ్లలోని నీటి కుళాయిలకు వాల్ ఏర్పాటు చేసుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సోమయ్యనగర్‌లో విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇళ్లలో నీటిని పొదుపుగా వాడాలన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయించుకోవాలని కోరారు. ర్యాలీలో కార్పొరేటర్ జగన్, వాటర్ వర్క్స్ మేనేజర్ అంకిత్, స్థానికులు పాల్గొన్నారు.

పల్లకీ సేవ.. కుంకుమార్చన



కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లిలోని అశోకాలో ఉగాది వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా సింగిల్ విండో మాజీ చైర్మన్ పడకంటి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో వసంత వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం రాత్రి అమ్మవారి పల్లకీసేవ, సోమవారం ఉదయం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం సోదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. – సుభాష్‌నగర్

